



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 175 | శనివారం 7 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 175 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 SATURDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది: అమిత్ షా



న్యూఢిల్లీ : దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుం దని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు.నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ట వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టన బెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు.మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

### సీఎం చంద్రబాబు కీలక ప్రకటన




అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం.పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు: హరీశ్ రావు

- కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
- గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు



హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి



హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

## హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలకు ఆటంకం కలిగించడం లేదు: ఇరాన్

న్యూఢిల్లీ : హోర్ముజ్ జలసంధిలో భారతీయ చమురు నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి సయీద్ ఖతిబ్‌జాదే ఒక అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ, భారత నౌకలను తాము అడ్డుకుంటున్నట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. అదే సమయంలో హిందూ మహాసముద్రంలో ఇరాన్ నౌకలపై జరుగుతున్న దాడుల విషయంలో భారత్ చొరవ తీసుకోవాలని, ఈ దాడులకు కారణమైన అమెరికాను ప్రశ్నించాలని ఆయన సూచించారు.హోర్ముజ్ జలసంధిలో స్థిరత్వం కోసం ఇరాన్ నిరంతరం ప్రయత్నిస్తుందని, ఒకవేళ ఆ జలసంధిని మూసివేయాల్సి వస్తే తామే అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి అలాంటి ఉద్దేశం లేదని, తమది బాధ్యతాయుతమైన దేశమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ జలాల్లో అమెరికా తీరు ప్రమాదకరంగా ఉందని, ఆ దేశపు "ఫుట్‌బాల్ మెంటాలిటీ" (దూకుడు స్వభావం) వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. భారత్, ఇరాన్ దేశాలు "చదరంగం" ఆడే మనస్తత్వం కలవని, అంటే దౌత్యపరమైన ఆలోచనలతో, వ్యూహాత్మకంగా సమస్యలను పరిష్కరించుకుంటాయని ఆయన అభివర్ణించారు. ఉద్రిక్తతలను తగ్గించుకోవడానికి దౌత్యమే సరైన మార్గమని, వివాదాలను చర్చల ద్వారానే పరిష్కరించుకోగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

## పశ్చిమాసియాలో యుద్ధం.. శంషాబాద్ నుంచి 12 విమానాలు రద్దు




హైదరాబాద్:శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లవలసిన 12 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు ఆర్జీఐఏ అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలతో పాటు గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన విమానాలు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 23 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీనితో విమానయాన సంస్థలకు రూ.100 కోట్ల డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇది భారత కరెన్సీలో సుమారు రూ.9,165 కోట్లు. భారత విమానయాన సంస్థలపై కూడా ఈ ప్రభావం అధికంగానే ఉంది.

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం కార్యాలయానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్: హైదరాబాద్ బేగంపేటలోని వాతావరణ కేంద్రం కార్యాలయానికి బెదిరింపు మెయిల్ వచ్చింది. కార్యాలయంలో 14 బాంబులు పెట్టామని, అవి మధ్యాహ్నం పేలుతాయంటూ ఆ మెయిల్‌లో హెచ్చరించారు. తనిఖీలు చేపట్టిన బాంబు స్క్వాడ్ ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించింది.హైదరాబాద్‌లో బాంబు బెదిరింపులు రావడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. శంషాబాద్ విమానాశ్రయం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈరోజు ఉదయం వాతావరణ శాఖకు బెదిరింపు మెయిల్ రావడం కలకలం రేపింది. అప్రమత్తమైన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిబ్బందిని బయటకు పంపించి బాంబు స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. ఈ బెదిరింపు మెయిల్ ఫేక్ అని తేల్చింది.

# ఎడిటోరియల్

## ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం

చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగగాడు. ఇవి గ్లోబల్ పాటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగానూ ఆశ్చర్యకరంగానూ ఉంటాయి.ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ క్పంచిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసిం. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుం. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు.దీన్ని గ్లోబల్ పాటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు క్పంచింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావా, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి.అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే!?ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్దులో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొంంచి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్ట్‌లు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మంని చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళు పట్టిం. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మంని చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే!ఇక అమెరికా విషయానికి వస్తే-- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కసి ఇరాన్‌పై ఈ దాడి చేసిం. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×ూ×ూ టెర్రరిస్ట్ అహ్మద్ ఆల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉం. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుం. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్న మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండా, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దా అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే-- రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా!అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉం. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చి అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మోహమాటంగా పాటిస్తుం.ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేడ్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు. అంబేడ్కర్‌కు బ్రిటీషర్ల మీద ఏ మాత్రం ప్రేమ లేదు. అంబేడ్కర్ రాజకీయాలు ఒక దెయ్యానికీ ఇంకో దెయ్యానికీ మధ్యలో గొడవ పెట్టి లాభపడ్డాయి. ఇ రాజీపడటం కాదు. వ్యూహాత్మకంగా వ్యవహరించడం. ఎందుకంటే-- యుద్ధం ఎలాగూ దేనినీ పరిష్కరించలేదు. అలాగని ఎన్ని తరాలు పోరాటాలు చేసి, ఎన్ని యుగాల వరకు సమస్యలతో సంసారం చేయగలదు ఈ పౌర జీవితం!శత్రువును అనుకూలంగా ఉపయోగించుకోవడం, తర్వాత తగలబెట్టడం అమెరికా రాజకీయం. అలా అని ఆ శత్రువులూ అమాయకులు కాదు, వాళ్ళకు అమెరికా ఎత్తులు తెలియకా కాదు. యాసర్ అరాఫత్‌కు వ్యతిరేకంగా అమెరికా తనను పెంచి పోషించిందని హమాస్‌కూ తెలుసు. అలాగే, హమాస్ అమాయక బలి పశువు అసలే కాదు. ఇలాంటి రాజకీయాల్ని అమెరికా ఒక ఎత్తుగడగా కాక ఒక రాజీలానో, ఆత్మగౌరవ సమస్యలానో చూసి ఉంటే-- ఈ రోజు ఆ దేశం అగ్రరాజ్యం కాగలిగేది కాదు.ఇప్పుడు అమెరికా ఎత్తులు ఊహకందని స్థాయిలో ఉన్నాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదం వెనుక అమెరికాను ఆర్థికంగా, మిలిటరీపరంగా అత్యంత సెక్యూర్డ్ పొజిషన్‌లో ఉంచే ప్రయత్నం ఉం. రానురాను ఇ తీవ్రస్థాయికి చేరుతోం. ఆ హోదా ఏ మాత్రం కలినా అమెరికా స్వీకరించే పరిస్థితిలో లేదు. నైజీరియాలో క్రిస్టియన్‌లపై బోకో హరాం అనే రాడికల్ ఇస్లాం సంస్థ ఊచకోత జరుపుతుంటే ఇదే అమెరికా అక్కడి ప్రభుత్వ తటస్థ వైఖరిని గర్హించి, తానే ముందుపడి ఆ సంస్థ స్థావరాలపై బాంబులు వేసిం. ఇలాంటివి చూసినప్పుడు-- అమెరికా ప్రపంచానికి ఆపద్బాంధవుడు లాగా అనిపిస్తుం. కానీ

# వివిధ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 06

బాపట్ల వ్యవసాయ కళాశాల వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం ఐ.సి.ఏ.ఆర్.సబ్ ప్లాన్ సహకారంతో నగరం గ్రామంలో రైతులకు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డా. లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం నువ్వు గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి తగ్గుతున్నందున వాటి పెంపుదలపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ అధికారి రమేష్ బాబు ఈ-క్రాప్ నమోదు మరియు కౌలు రైతులకు సి.సి.ఆర్.సి కార్డులు అందించి, వారు జె.ఎల్.జి.సమూహంగా ఏర్పడితే రైతులు రుణాలు పొందే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ కే.శివకృష్ణ రైతులకు అందుబాటులో ఉన్న రుణాల గురించి వివరించి పంట రుణం 5 నుండి 22 లక్షల వరకు ఉంటుందని, ఒక్క సంవత్సరంలో చెల్లిస్తే వడ్డీ సబ్సిడీ కూడా అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా కిసాన్ డ్రోన్ పథకం ద్వారా ప్రతి గ్రామంలోనూ డ్రోన్ సాంకేతికతను ప్రోత్సహిస్తూ 5 లక్షల రూపాయల రుణాన్ని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకొనవలసిందిగా డా. కె. అచ్యుత రాజు కోరగా ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డా. కె.సుశీల రైతులు వ్యవసాయంతో పాటు పశు సంవర్ధకాన్ని కూడా చేపడితే ఆదాయం పెరుగుతుందని, మార్కెటింగ్ మరియు ఇన్పుట్ సరఫరాను పెంచుకోవడానికి ఎఫ్.పి.ఓ లను ప్రారంభించాలని కోరారు. డా. ఎస్.హైమ జ్యోతి పశు సంవర్ధక శాఖ కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేకంగా రుణాలు అందజేస్తుంది కాబట్టి రైతులు కోళ్ళు, గొర్రెలు, మేకల పరిశ్రమలను కూడా స్థాపించుకోవాలని తెలిపారు. ఐ.సి.ఏ.ఆర్. సబ్ ప్లాన్ కోఆర్డినేటర్ డా.బి. అపర్ణ పంటల వైవిధ్యం గురించి వివరించి, ప్రభుత్వ పథకాలు రైతుల పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.ఎస్ సి. వ్యవసాయ విద్యార్థినులు జి.చరిష్మా, ఎం. గాయత్రి, స్థానిక టిడిపి మరియు బిజెపి అధ్యక్షులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో సోమవారం పీజీఆర్ఎస్: ప్రజల ఫిర్యాదుల స్వీకరణకు జిల్లా అధికారుల హాజరు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 06: ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల 9వ తేదీ సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారని శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరిస్తారని చెప్పారు.చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అదే రోజు బాపట్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు అర్జీలతో ఎవరూ రావద్దని కూడా సూచించారు.ప్రతి రెవెన్యూ డివిజన్‌లో మరియు మండల తహశీల్దార్ కార్యాలయాలలో తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.పీజీఆర్ఎస్‌లో ఇప్పటికే అందజేసిన అర్జీలు పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవాలనుకునే వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో కూడా అర్జీలు నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కోరారు.

# మహిళా భద్రతపై పోలీసుల ప్రత్యేక అవగాహన

## జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 06: సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు శుక్రవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళా పోలీస్ అధికారులతో కలిసి సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖలో నిత్యం వినియోగించే ఆయుధాలు, పరికరాలు, బాంబ్ డిస్పోజల్ సామగ్రి, పోలీస్ డాగ్స్, డ్రోన్లు, కమ్యూనికేషన్ వ్యవస్థల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే నేరస్థల పరిశీలనలో క్లూస్ టీం ఆధారాలు సేకరించే విధానం, ఫింగర్ ప్రింట్స్ సేకరణ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థినులతో పోలీసులు మమేకమై మహిళల రక్షణ, భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి కూడా తెలియజేశారు. బాలల సమస్యలకు చైల్డ్ హెల్ప్‌లైన్ -- 1098, మహిళల సమస్యలకు ఉమెన్ హెల్ప్‌లైన్ -- 181, అత్యవసర సేవలకు పోలీస్ హెల్ప్‌లైన్ -- 112, సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులకు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ -- 1930 నంబర్లను ఉపయోగించవచ్చని వివరించారు.ఈ సందర్భంగా సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 నుండి మార్చి 8 వరకు మహిళా సాధికారత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మహిళల భద్రత, పోలీస్ విధులపై విద్యార్థినులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించినట్లు తెలిపారు. మహిళల సాధికారతను పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు, మహిళల గౌరవాన్ని ప్రతిబింబించే చిత్రాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ రోజు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా 'ఓపెన్ హౌస్' కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇతర శాఖల అధికారులతో కలిసి భారీ స్థాయిలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ బి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బాపట్ల పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# మల్లారం రైతు వేదికలో ఆన్‌లైన్ సెమినార్

**దమ్మపేట(మార్చి 06):**

కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత వ్యవసాయ రంగానికి ఇచ్చే చేయూత గురించి రైతులకు ఆన్‌లైన్ సెమినార్ ద్వారా తెలియజేశారు. ఈ ఆన్‌లైన్ సెమినార్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉన్న పంటలు సాగుచేయటం ద్వారా రైతులు లాభం పొందాలని సూచించారు. రసాయన రహిత పంటలు సాగు చేసి నేలలను కాపాడి, సేంద్రియ ఉత్పత్తులను సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సెక్రటరీ స్థాయి అధికారులు మరియు శాస్త్రవేత్తలు వివిధ పథకాల గురించి వివరించారు. కొబ్బరి ప్రోత్సాహక పథకం జీడి మామిడి, కోకో అభివృద్ధి పథకం, బాదం, వాల్నట్, పైన్ నట్ ప్రోత్సాహ పథకం గంధం, అగార్ వుడ్ ప్రోత్సాహక పథకం, ఫార్మర్స్ రిజిస్ట్రీ, పంటల వైవిద్దీకరణ మొదలైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026- 27 ఆర్థిక సంవత్సరం పథకాల గురించి వెబినార్ కార్యక్రమం మల్లారం రైతు వేదిక లో రైతులకు ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి కుమార్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏ.ఇ.ఓ దీప్తి, అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ పునర్నిర్మాణానికై ప్రత్యేక పూజలు





రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 06:మండలంలోని దేశాయిపేట గ్రామం నందు శ్రీ పార్వతి సమేత రామలింగ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శివాలయం పునర్నిర్మానానికై శుక్రవారం ఆలయంలో ప్రయేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజాదికాల అనంతరం శివలింగం, చౌడేశ్వరీ దేవి, విఘ్నేశ్వరస్వామి తదితర విగ్రహాలను ఆలయం నుంచు తొలగించి మరోక ప్రత్యేక రూములో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాల్లో దేశాయిపేట గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు. మధ్యాహ్నం సుమారు 5వేల మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆనదవర్ధినీ సమాజం, దేశాయిపేట గ్రామ సేనాధిపతులు, పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల ), మార్చి 06:
జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం బాపట్ల పట్టణం నరాలశెట్టివారిపాలెం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు, బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, బాపట్ల పోలేరమ్మ తల్లి దేవస్థాన ముఖ్య కార్యదర్శి రాగం శివరాంప్రసాద్ , నరాలశెట్టి శేఖర్, గోపవరపు భాను ప్రకాష్, పెదమల్లుసూరిబాబు, జొన్నకూటి బుజ్జిబాబు, కదింశెట్టి మణికంఠ, నరాలశెట్టి కృష్ణమూర్తి, జిడుగు రాజేష్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, గ్రామ ప్రజలు బాపట్ల నియోజకవర్గంలోని సాదక్ (క్రియాశీలక వాలంటీర్లు), జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కంప్రెస్డ్ బయోగ్యాస్ కాన్క్లేవ్‌లో పాల్గొన్న ఎంపీ కృష్ణప్రసాద్



రాయల్ జర్నలిజం (బాపట్ల ), మార్చి 06:
భారత గ్రీన్ ఎనర్జీ ఫెడరేషన్ (ఐ?ఎఫ్‌జీవీ) ఆధ్వర్యంలో పుణేలో నిర్వహిస్తున్న "కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) కాన్క్లేవ్ 2026" ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమర్థవంతమైన, బలమైన సీబీజీ ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థ వైపు అడుగులు" అనే నినాదంతో రెండు రోజుల పాటు (మార్చి 6–7) సాగే ఈ సదస్సులో, దేశంలో జీవ ఇంధన రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, సాంకేతిక పరిజ్ఞానం, సుస్థిర వ్యాపార నమూనాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడంలో మరియు శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ వ్యర్థాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం వల్ల రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని వివరించారు.

# 8న ఉచిత మెగా మెడికల్ క్యాంప్

రాయల్ జర్నలిజం (చీరాల),మార్చి 06: రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి చీరాల ఆధ్వర్యంలో ఈనెల ఎనిమిదో తేదీ పట్టణంలోని ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ ఆవరణలో గల ఓపెన్ ఎయిర్ థియేటర్లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బాచిన నాగమల్లేశ్వరరావు, వంశీకృష్ణ, కోశాధికారి రవితేజ, ప్రాజెక్టు చైర్మన్ రావి వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటల నుండి వైద్య శిబిరం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాలకు చెందిన 8 మంది డాక్టర్లు పాల్గొంటున్నట్లు వివరించారు. ఉచిత రిజిస్ట్రేషన్, ఉచిత పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు, అవసరమైన వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని చీరాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ప్రజా దర్బార్‌కు 25 అర్జీలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 06:
చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అదేశానుసారం మండలంలోని కొత్తపేటలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా




దర్బార్ కార్యక్రమానికి 25 అర్జీలు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఫోర్ సిబ్బంది, కూటమి నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలు స్వీకరించారు. మొత్తం 25 అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణం, ఇంటి స్థలము కోసం 17, పెన్షన్స్ 7, పలు సమస్యలపై 1 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, ఏఎంసి డైరెక్టర్ పద్మిని, పట్టణ అధ్యక్షుడు సురేష్, మహిళా అధ్యక్షురాలు నాగేంద్రమణి, నాగలక్ష్మి, రాణి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సాసెట్ రజతోత్సవ్ వేడుకలు

రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 06:
స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాల రజతోత్సవ వేడుకలు, జాతీయ టెక్నికల్ సింపోజియం సాసెట్ రజితోత్సవ్ 2026 శుక్రవారం ఘనంగా ముగిసినట్లు కళాశాల సెక్రటరి వనమా రామక్రిష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. గురువారం రాత్రి జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చీరాల నియోజకవర్గ సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, విశిష్ట అతిధిగా నైవేలి లిగ్నైట్ కార్పోరేషన్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, ప్రసన్న కుమార్, గెస్ట్ ఆఫ్ హానర్‌గా మాజీ మంత్రి, కళాశాల ఫౌండర్ ఛైర్మన్ వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్ధులకు ఆధునిక సదుపాయాలను కల్పించి, మంచి అధ్యాపక బృందంచే విద్యాబోధన అందిస్తున్న కళాశాల ఈ ప్రాంతంలో ఉండటం హర్షించ దగ్గ విషయమన్నారు. అత్యుత్తమ ఉత్తీర్ణతతో, మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించటంపై యాజమాన్యం దృష్టి సారించడం, వారి ఉన్నతికై మేలైన బాటను వేసి, ఒక ప్రత్యేకమైన శైలిలో కళాశాలను అభివృద్ధి పధంలో నడిపినందుకు కళాశాల ఫౌండర్ ఛైర్మన్ వనమా వెంకటేశ్వర రావును, కమిటి సభ్యులను అభినందించారు. విద్యార్ధులు చదువుకునే చదువులో పోటీతత్వాన్ని ప్రదర్శించాలన్నారు. విద్యార్ధులు 4సం॥ కష్టపడి చదివినట్లైతే జీవితం మొత్తం సుఖపడవచ్చునని తెలిపారు. విద్యార్ధులు విజయం వైపు ప్రయాణం చేసి ప్రయోజకులు అవ్వాలని ఆకాంక్షిచారు. విద్యార్ధులు అందుబాటులో ఉన్న అవకాశాలు తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలిపారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను బాపట్ల జిల్లా లో సెయింట్ ఆన్స్







కళాశాలకు కేటాయించడం తమ ప్రాంత విద్యార్థులకు మంచి అవకాశమన్నారు. గెస్ట్ ఆఫ్ హానర్‌గా విచ్చేసిన యం. ప్రసన్న కుమార్ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్ధులు మల్టి డైమన్షన్ టాలెంట్ పై దృష్టి సారించాలని తెలిపారు. భవిష్యత్తుపై ఆశావాద దృక్పధముతో ముందుకు అడుగులు వెయ్యాలని తెలిపారు. విద్యార్ధులు తాము నేర్చుకునే రోజులలో ఉన్నతమైన ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్ధి దేశ ఆభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ముఖ్యముగా పవర్ జనరేషన్ రంగంలో భారతదేశము స్వయంసమువృద్ధిని సాధించాలన్నారు. కార్బన్ న్యూటల్ వైపు భారతదేశం అడుగులు వేయాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్ధి తమవంతు కృషిచేయాలని తెలిపారు. విద్యార్ధులు సరియైన నైపుణ్యాలను అంకింత భావముతో అభివృద్ధి చేసుకోని వికసిత భారత్‌లో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షిచారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతి ప్రధానము చేశారు. మద్దులూరి మాల కొండయ్య గారికి, యం. ప్రసన్న కుమార్ కు కళాశాల యాజమాన్యము దుశ్యలువాతో సన్మానము చేశారు. శుక్రవారం విద్యార్ధులకు ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ క్విజ్, సాసెట్ ప్రీమియర్ లీగ్, ఆన్‌లైన్ గేమింగ్, జెమిని అండ్ ఐ పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. శుక్రవారం రాత్రి ప్రముఖ సినీ గాయకులచే గీత ఆలాపన, విద్యార్ధులచే సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమాలతో రజతోత్సవ వేడుకలు ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ వనమా రాఘవేంద్ర రావు గారు, వైస్ ఛైర్మెన్ బి ఫణి రాజు గారు, కళాశాల డైరెక్టర్ లు, యాజమాన్యం, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగు సాగుతూ అధిక లాభం



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 06:తక్కువ స్థలంలో వేసిన పంట ద్వారా ఎక్కువ లాభాలను ఆర్జించే పంటగా పుట్టగొడుల ఉత్పత్తి ప్రసిద్ధి చెందిందని మొక్కల తెగుళ్ల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. షేక్ అబ్దుల్ సలాం అన్నారు. అప్పికట్ల గ్రామంలోని బృందావన కాలనీలో బాపట్ల వ్యవసాయ కళాశాల నిర్వహించిన పుట్టగొడుగుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడుతూ రైతులు పుట్టగొడుగుల పెంపంకపట్ల దృష్టి సారిస్తే అది వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. యువ రైతుల స్వయం ఉపాధికి పుట్టగొడుగుల పెంపకం దోహదపడుతుందన్నారు. రైతులకు పుట్టగొడుగుల పెంపకానికి కావలసిన స్పాన్, సంచీలు, ఫంగిసైడ్లు ఉచితంగా అందించి వారికి పలు సూచనలు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బి.యస్సీ చివరి సంవత్సరం ఈ ఎల్.పి. విద్యార్థులు, యువ రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# పేరలి ఉన్నత పాఠశాలలో జరిగిన ఘటనపై ఎస్సై రవీంద్ర కన్నెర్ర

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), మార్చి 06: కర్లపాలెం మండలం పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన గొడవ రెండు సామాజిక వర్గాల కొట్లాటకు దారి తీసే విధంగా తయారయింది. ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగిన సంభాషణ రెండు సామాజిక వర్గాల మధ్య పెద్ద గొడవ జరిగే వరకు వెళ్ళింది. విషయం తెలుసుకున్న కర్లపాలెం ఎస్సై రవీంద్ర వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలతో మాట్లాడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ సమావేశానికి హాజరైన ఆయన ఎస్సై రవీంద్ర విద్యార్థులందరికీ గట్టి కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి విద్యార్థికి పాఠశాల దశ ఎంతో ప్రాముఖ్యమైనదని అలాంటి దశలో ఉన్న మీరు దానిని వ్యర్థం చేసుకోకుండా కేవలం చదువు మీద దృష్టి పెట్టాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు అయితే భవిష్యత్తు అంధకారంగా ఉంటుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. అనంతరం భవిష్యత్తులో ఇలాంటి గొడవలు జరగకుండా తల్లిదండ్రులందరితో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి సమక్షంలో విద్యార్థులతో ఆయన మాట్లాడారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఎస్సై రవీంద్ర తీసుకున్న చొరవకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి చిన్నోడు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# చిన్నగంజాంలో 8న మెగా కంటి వైద్య శిబిరం

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు – ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి



రాయల్ జర్నలిజం (చిన్నగంజాం) మార్చి 06: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో ఈనెల 8వ తేదీన ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో, ప్రముఖ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించనున్నారు.శిబిరంలో పాల్గొనే ప్రజలకు నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించనున్నారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన రోగులను గుర్తించి వారికి ఉచిత శస్త్ర చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ప్రత్యేక కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ డిఆర్డిఏ--సెర్ఫ్ సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి రుణాలను సబ్సిడీపై అందజేయనున్నట్లు తెలిపారు. కొంతమంది లబ్ధిదారులకు వాహనాలను కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, మహిళలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుంది



రాయల్ జర్నలిజం (మార్కాపురం) మార్చి 6 : భాష్యం పాఠశాలలో ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు మార్కాపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో శుక్రవారం యు కె జి, ఐదవ తరగతి విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవ వేడుకలు ప్రకాశం జోన్ జెడ్ ఈ ఓ కృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రిన్సిపల్ కేవీ.నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం మండల తహశీల్దార్ కే.చిరంజీవి పాల్గొని విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందచేశారు. గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలతో విద్యార్థులలో చదువుపై మరింత ఆసక్తి కలుగుతుందని తహసీల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రత్యేకంగా అలరించారు. కార్యక్రమంలో పాఠశాల లిటిల్ చాంప్స్ ఇంచార్జ్ హేమసుధ, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.....

# ప్రజా దర్బార్

రాయల్ జర్నలిజం (యర్రగొండపాలెం) మార్చి 6 : యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు.ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , కూటమి నాయకులు పాల్గొన్నారు...



# రైల్వేస్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



హైదరాబాద్: నాంపల్లి రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఈ రైల్వే స్టేషన్‌ను అత్యాధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నారు. 2027 చివరికల్లా ఈ స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్టేషన్ అభివృద్ధి పనులు సాగుతున్నాయని.. ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ నిర్మిస్తామని చెప్పారు.రైల్వే స్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద తెలంగాణలోని రైల్వే స్టేషన్లు సరికొత్త రూపురేఖలను సంతరించుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40కి పైగా రైల్వే స్టేషన్లను ఈ పథకం కింద ఎంపిక చేసి.. వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి ప్రధాన స్టేషన్లతో పాటు నిజామాబాద్, మహబూబ్ నగర్, వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోని స్టేషన్లను కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారు.ఈ పథకంలో భాగంగా.. నాంపల్లి రైల్వే స్టేషన్‌ను 2027 చివరికల్లా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ తరహాలో ఆధునిక హంగుల్నీ కల్పిస్తామని తెలిపారు. నాంపల్లి రైల్వేస్టే షన్ అభివృద్ధి పనులపై అధికా రులతో గురువారం (మార్చి 5) ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలి దశలో రూ. 327 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. దశల వారీగా స్టేషన్ రూపు రేఖలే మారు స్తామని తెలిపారు. నాంపల్లి రైల్వేస్టే షన్ నుంచి మెట్రో స్టేషన్‌కు స్కై వాక్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.కాగా, రైల్వే స్టేషన్లను విమానాశ్రయాల తరహాలో అత్యాధునిక సౌకర్యాలు కల్పిం చనున్నారు. స్టేషన్ల ముఖ ద్వారాలను స్థానిక సంస్కృతి, కళలను ప్రతిబింబించేలా అందంగా తీర్చిదిద్దుతున్నారు. స్టేషన్ ఆవరణలో విశాలమైన వెయిటింగ్ హాళ్లు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, ఆధునిక ఫర్నిచర్, ఉచిత వై-ఫై వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. పాదచారుల కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, స్టేషన్ చేరుకునేందుకు లిఫ్టులు, ఎస్కలేటర్లు నిర్మిస్తున్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులు, టాయిలెట్లు నిర్మిస్తూ స్టేషన్లను అందరికీ అందు బాటులో ఉండేలా రూపొందిస్తున్నారు.మౌలిక సదుపాయాలే కాకుండా, ట్రాఫిక్ నిర్వహణపై కూడా రైల్వే అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. స్టేషన్ వెలుపల వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన స్థలాలను కేటాయించారు. బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు వీలుగా సిటీ సెంటర్ తరహాలో అభివృద్ధి చేస్తున్నారు. వన్ స్టేషన్-వన్ ప్రొడక్ట్ కింద స్థానిక ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక స్టాళ్లను కూడా ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. పర్యావరణ హితంగా ఉండేలా స్టేషన్ ఆవరణలో సోలార్ ప్యానెల్స్, గ్రీన్ బెల్ట్స్, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను కూడా అమలు చేస్తున్నారు. ఈ పనులన్నీ పూర్తయితే తెలంగాణలో రైలు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా, ఆహ్లాదకరంగా మారనుంది.

# ఇంజినీరింగ్ కాలేజీలకు కొత్త ట్యూషన్ ఫీజులు..

## రూ.లక్ష ఫీజు దాటిన కాలేజీలు ఎన్ని ఉన్నాయంటే..?



హైదరాబాద్:తెలంగాణలోని 160 ఇంజినీరింగ్ కాలేజీలకు 2025-28 బ్లాక్ పీరియడ్‌కు కొత్త ట్యూషన్ ఫీజులను ప్రభుత్వం ఖరారు చేసింది. 33 కాలేజీల్లో ఫీజు లక్ష దాటగా.. 19 కాలేజీల్లో ఫీజులు తగ్గాయి. 70 కాలేజీల్లో పాత ఫీజులే కొనసాగనున్నాయి. ఫీజులు తగ్గిన కాలేజీల్లో అదనంగా చెల్లించిన మొత్తాన్ని విద్యార్థులకు యాజమాన్యాలు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.తెలంగాణలోని 160 ఇంజినీరింగ్ కాలేజీలకు కొత్త ట్యూషన్ ఫీజులను నిర్ధారిస్తూ విద్యాశాఖ గురువారం (మార్చి 5) జీవో జారీ చేసింది. ఈ కొత్త ఫీజులు 2025-28 ఆర్థిక సంవత్సరాలకు బ్లాక్ పీరియడ్‌కు వర్తిస్తాయి. మూడేళ్ల బ్లాక్ పీరియడ్ అంటే.. 2025-26, 2026-27, 2027-28 విద్యా సంవత్సరాల్లో బీటెక్ ఫస్టియర్‌లో చేరినవారికి ఈ కొత్త ఫీజులు వర్తిస్తాయి. ఆయా స్టూడెంట్స్ నాలుగేళ్లపాటు అవే రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 33 ఇంజినీరింగ్ కాలేజీల్లో రూ.లక్షకు పైగా.. రెండు కాలేజీలకు రూ.లక్షగా ఫీజును నిర్ణయించారు. గత బ్లాక్ పీరియడ్‌లో ఫీజు రూ.లక్ష దాటిన కాలేజీ సంఖ్య 33 ఉండగా.. ఈసారి కూడా అంతే ఉన్నాయి. రూ.లక్ష ఉన్న కాలేజీల సంఖ్య అప్పట్లో 7 కాగా ప్రస్తుతం 2కి తగ్గాయి.అత్యధికంగా సీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీకి ఫీజు రూ.1.83 లక్షలుగా విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. రూ.1.75 లక్షలతో వాసవి కాలేజీ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ 19 కాలేజీలకు ట్యూషన్ ఫీజులను తగ్గించడంతోపాటు.. 70 కాలేజీలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా సర్కార్‌కు సిఫార్సు చేసింది. ఈ మేరకు ఆ సిఫార్సుకు ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. 21 కాలేజీలకు కనీస ఫీజు రూ.45 వేలు గా నిర్ణయించారు. ఈ కొత్త ట్యూషన్ ఫీజులు ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచే అమల్లోకి వస్తాయి.ఈసారి 19 కాలేజీలకు ఫీజు తగ్గించారు. అంటే గత విద్యా సంవత్సరం వరకు ఉన్న ఫీజులో టీఏఎఫ్ఆర్సీ కోత పెట్టింది. గత ఆగస్టులో ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సందర్భంగా స్టూడెంట్స్ నుంచి పాత ఫీజులనే వసూలు చేశారు. తాజాగా ఫీజు తగ్గడంతో సొంతంగా ఫీజు చెల్లించినవారికి ఆయా కాలేజీలు ఆ వ్యత్యాసం మొత్తాన్ని వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

**రూ.లక్షన్నర వరకు ఫీజున్న కాలేజీలు ఇవే..**

సీబీఐటీ (1.83 లక్షలు), వాసవి (1.75 లక్షలు), ఎంజిఐటి (1.67 లక్షలు), సివిఆర్(1.63 లక్షలు), నారాయణమ్మ (1.62 లక్షలు), గోకరాజు (1,60,500), వీఎన్ఆర్ (1,59,600)

# ఇన్‌స్టాగ్రామ్ పరిచయం.. తల్లి బంగారం అమ్మేసి ప్రియుడికి ఖరీదైన బైక్ కొనిచ్చిన కూతురు

హైదరాబాద్:రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇన్‌స్టాగ్రామ్ మాయలో పడి ఓ యువతి కన్నతల్లి బంగారానికే ఎసరు పెట్టింది. ఇన్‌స్టాలో పరిచయమైన ప్రియుడు ఖరీదైన బైక్ కావాలని అడగటంతో ఇంట్లో ఉన్న తల్లి బంగారాన్ని ఎవరికీ తెలియకుండా అమ్మేసి అతడికి కొత్త బైక్ కొనిచ్చింది. ఇంట్లో నగలు కనిపించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారణలో అసలు విషయం వెలుగుచూసింది.సోషల్ మీడియా పిచ్చిలో పడిపోతున్న యువత గాడి తప్పుతున్నారు. చదువుకునే వయసులోనే ప్రేమ, పెళ్లిళ్లు అంటూ తప్పటడుగులు వేస్తున్నారు. ఒకర్నొకరు చూసుకోకుండానే ప్రేమలో పడిపోతున్నారు. తల్లిదండ్రులను తెలియకుండా అన్నీ సమర్పించేసుకుంటున్నారు. తాజాగా.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ఓ యువతి చేసిన పని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఇన్‌స్టా ప్రియుడి కేసం తల్లి బంగారాన్ని అమ్మేసి ఖరీదైన బైక్ కొనిచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడితో యువతికి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచయం ఏర్పడింది. కొద్దిరోజులకే ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే, ఆ యువకుడు యువతిని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తన స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకోవడం మొదలుపెట్టాడు.తనకు ఒక ఖరీదైన స్పోర్ట్స్ బైక్ కావాలని.. అది కొనిస్తేనే మన ప్రేమ కొనసాగుతుందని సదరు యువకుడు యువతిని డిమాండ్ చేశాడు. ప్రియుడి కోరిక తీర్చడానికి తన దగ్గర అంత పెద్ద మొత్తంలో డబ్బు లేకపోవడంతో.. ఆ యువతి అడ్డదారి తొక్కింది. ఇంట్లో ఎవరికీ తెలియకుండా తల్లి దాచుకున్న బంగారు ఆభరణాలను తీసుకెళ్లి అమ్మేసింది. బంగారం అమ్మగా వచ్చిన డబ్బుతో ప్రియుడు కోరిన విలాసవంతమైన బైక్‌ను కొని గిఫ్ట్ కింద ఇచ్చేసింది. కొన్ని రోజుల తర్వాత ఇంట్లో ఉండాల్సిన బంగారం కనిపించకపోవడంతో తల్లి ఆందోళనకు గురైంది. ఇంట్లో వెతికినా ప్రయోజనం లేకపోవటంతో చివరకు ఎల్లారెడ్డిపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కూతురిపై అనుమానంతో పోలీసులు విచారించగా.. అసలు విషయం చెప్పింది. తానే బంగారాన్ని కొట్టేసి తన ప్రియుడికి బైక్ కొనిచ్చినట్లు ఒప్పుకుంది. కన్నకూతురే ప్రియుడి కోసం ఈ పని చేసిందని తెలిసి ఆ తల్లి షాక్‌కు గురైంది. కాగా, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో స్నేహం చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఎవర్ని పడితే వారిని గుడ్డిగా నమ్మొద్దని చెబుతున్నారు. సోషల్ మీడియాలో ఏర్పడే పరిచయాలు అన్ని సార్లు నిజమైనవి కాకపోవచ్చునని.. ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# హైదరాబాద్‌లో పెట్రోల్ కొరత ఉందా..? డీలర్ల అసోసియేషన్ కీలక ప్రకటన



హైదరాబాద్: హైదరాబాద్‌లో పెట్రోల్ కొరత ఏర్పడనుందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలపై పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ స్పందించింది. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరా నిలిచిపోతుందనే ప్రచారంలో వాస్తవం లేదని చెప్పారు. కనీసం నెలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని అసోసియేషన్ ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. గత వారం రోజులుగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు, బాంబులతో దాడి చేస్తోంది. ఇరాన్ సైతం ప్రతిదాడులకు దిగింది. అరబ్ దేశాల్లోని అమెరికా స్థానిక స్థావరాలపై విరుచుకుపడుతోంది. ఇలా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడవచ్చంటూ గత మూడ్రోజులుగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వదంతులు వ్యాపించాయి. లీటర్ పెట్రోల్ రూ.500 అవుతుందంటూ ప్రచారం జరిగింది. దీంతో ఆందోళన చెందుతున్న వాహనదారులు ఒక్కసారిగా బంకుల వద్దకు క్యూ కడుతున్నారు. పాతబస్తీలోని పెట్రోల్ బంకుల్లో అయితే గంటల తరబడి నిలబడి వాహనాలతో పాటు, బాటిళ్లు, క్యాన్లలో పెట్రోల్ నింపుకొని నిల్వ చేసుకుంటున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే, పెట్రోల్ కొరతపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. పెట్రోల్ సరఫరాలో ప్రస్తుతం ఎటువంటి అంతరాయం లేదని వాహనదారులు ఈ పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని సూచించారు. డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. అమరేందర్ రెడ్డి ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా స్థిరంగా ఉందని చెప్పారు. కనీసం ఒక నెల పాటు సరిపోయే ఇంధన నిల్వలు మన వద్ద ఉన్నాయన్నారు. యుద్ధం కారణంగా సరఫరా దెబ్బతింటుందనేది కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో హెచ్చుతగ్గులు ఉండవచ్చునని.. అది నేరుగా రిటైల్ అవుట్‌లెట్లలో తక్షణ కొరతకు దారితీయదని బాలానగర్‌కు చెందిన డీలర్ రాజీవ్ అమరం స్పష్టం చేశారు.పెట్రోల్ కొరత వదంతుల ప్రభావంతో గడిచిన రెండు రోజుల్లో ఇంధన విక్రయాలు ఒక్కసారిగా పెరిగాయని డీలర్లు చెబుతున్నారు. పంజాగుట్ట వంటి రద్దీ ప్రాంతాల్లో వాహన దారులు తమ వాహనాల ట్యాంకులను ఫుల్ చేయించుకోవడం కనిపించిందని అంటున్నారు. భారత ప్రభుత్వం వివిధ దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుందని.. సరఫరా గొలుసు చాలా పటిష్టంగా ఉందని అధికారులు చెబుతున్నారు. కాబట్టి అత్యవసరమైతే తప్ప అనవసరంగా పెట్రోల్ బంకుల వద్ద రద్దీ పెంచవద్దని వారు సూచిస్తున్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# World on edge as US launches strikes on Iran

The Israel–Iran conflict has taken a grim turn as the US has directly involved itself in the fray by breaching Iranian airspace and hitting its three nuclear sites. The United States' unprecedented strikes on three Iranian nuclear facilities — Natanz, Fordo, and Isfahan — have raised the chances of other powers like Russia and China joining it covertly. What began as a shadow conflict between Israel and Iran has now erupted into a wider confrontation with global stakes, as Washington's intervention risks igniting a regional conflagration with cascading consequences for energy security, international diplomacy, and global peace. In a moment of grave international concern, Indian Prime Minister Narendra Modi emerged as a voice of restraint and reason. He spoke directly with Iran's newly elected President, Masoud Pezeshkian, and urged immediate de-escalation, emphasising dialogue and diplomacy as the only viable path forward. The entry of the US into the fray dramatically raises the stakes. With multiple US military bases spread across the Gulf and Iran's bid to block the Strait of Hormuz — a vital chokepoint through which over 20 per cent of the world's oil passes — the risk of a broader regional war is real and immediate, resulting in hardships for many nations dependent upon Gulf oil, including India. India, with its deep energy dependence on Gulf states and close ties to both Iran and the US, is vulnerable to the ripple effects of the conflict. A disrupted oil supply could cause domestic inflation to spike, derail economic forecasts, and strain foreign exchange reserves. Moreover, India's strategic investment in Iran's Chabahar Port — a crucial component of its connectivity to Afghanistan and Central Asia — could be imperilled by continued instability. India's diplomatic tightrope walk is therefore not just about foreign policy symbolism; it is about national interest and regional stability. PM Modi's appeal reflects not only India's strategic calculus but also its potential to play the role of a mediator in a time of intensifying hostilities. Beyond regional tensions, the current escalation has shaken global oil markets. Prices have surged amidst fears of supply disruption. This is not merely an Israel–Iran war anymore. It has the contours of a conflict that could draw in global powers, unsettle economies, and rupture the fragile world order. With tensions at an all-time high, the window for diplomacy is narrowing. Yet, it is precisely at this point that the world needs more statesmanship and less brinkmanship. Iran must be given diplomatic avenues to avoid escalation without losing face.The US must show strategic restraint and allow space for mediation. Israel must realise that regional peace cannot be achieved through unilateral military campaigns. In this fragile moment, countries like India can serve as credible voices for peace. By engaging all sides through backchannels and multilateral forums like the UN, BRICS, and the Non-Aligned Movement, India could help forge a ceasefire framework — or at least open lines of dialogue. In this fraught hour, the world must heed calls like that of Prime Minister Modi —

# Developed India: A Vision for a $35 Trillion Economy by 2047

India has emerged as the fastest-growing major economy in the world, powered by a bold vision of inclusive development and transformative reforms. It is now poised to join the club of developed nations as its GDP is fourth largest in the worldIndia is emerging as an economic superpower. India's growth rate is the highest in the world. The Indian economy is the fourth largest economy in the world with $4.2 trillion. In the 11 years between 2014 and 2025, the country has registered remarkable economic and social progress. Many other countries have progressed during this period but India's progress, especially economic progress, is different. Transfer of political power has been happening and will continue to happen but in the context of India, the power change of 2014 will have to be seen from a different perspective. The historical mandate of 2014 was clear that India now wants to see itself as a developed India.Due to the development-oriented decisions of the Narendra Modi Government, India is the fastest-growing economy in the world today. In the coming years, the GDP growth rate will remain between 6.5 to 9 per cent. The credit for this goes to the mantra of 'Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas' which binds 145 crore people of India together. Modi Government's emphasis is on inclusive development.The goal of Developed India 2047 is to make India a fully developed nation on the eve of the 100th anniversary of independence. This ambitious mission focuses on establishing India as an economic, social and political world leader. Achieving the goal is difficult but not impossible. Indian economy will reach $4.5 trillion by the end of 2025. India's economy can reach $35 trillion by 2047.For India to reach a developed economy of $35 trillion by 2047, GDP growth of 8 to 11 per cent for 20 years is mandatory for which a holistic and coordinated vision is required. India will become the third-largest economy in the world by 2028. The Indian economy is estimated to be $7 trillion by 2030, $19 trillion by 2040 and $35 trillion by 2047.No vision can be achieved without a mission. The goal of achieving the vision of a $35 trillion dollar developed economy for India will be possible through MODI, Mission of Developed India.Any country needs a large market to sell goods and services. Demand comes from the market itself. In order to fulfill goods and services are produced. India is the largest consumer market in the world today. Every country is looking at India as the world's largest market.The country has to become self-reliant in every field. Programs, like Make in India, Startup India, and Digital India, are working as fuel in giving economic momentum to the country. India is a country of youth. More than 67 per cent of the country's population is young. Workforce participation, which is currently 56 per cent, needs to be taken to 70 per cent in the next 10 years. Creating extensive employment opportunities in manufacturing, MSME and service sectors should be the priority of the Government. India will remain the world's top global workforce contributor for many decades to come.To make India a developed country, extensive structural and policy reforms will have to be done. Capex expenditure has been increased 6 times in the last 10 years, which needs to be increased to `15 lakh crore by 2030.To promote the manufacturing sector, special attention needs to be given to Make in India, Startup India, 6.3 crores MSME units and capital expenditure. Our goal should be to increase Indigenous production in sectors like electronics, semiconductors, defence and renewable energy. The tax burden on citizens and corporations should be further reduced. Tax slabs should not be more than three. Successful implementation of Make in India but Make for World can increase India's exports manifold. Our total exports are $825 billion which will soon become $1 trillion. By 2047, the country's exports can reach $10 trillion. There is a need to get rid of impractical and unnecessary rules and regulations which will increase ease of doing business and reduce compliance costs. This will also have a huge positive impact on foreign investment coming to India. In the last 10 years, FDI inflow has been $668 billion.The most important thing for the digital revolution is the number of internet users. In 2010, the number of people using the internet was only 8 per cent, which reaching 55 per cent by 2025 is commendable. For digitisation, 6.92 lakh kilometres of optical fibre have been laid in the country. Today, there are 94 crore broadband subscribers in the country. 49 per cent of the world's digital transactions happen in India alone.It is a matter of pride for India to have 172 billion digital transactions in 2024. After the Digital Revolution-1, now there is a need for Digital Revolution-2. There is a need to take internet penetration to 70 per cent by 2030.Tourism contributes 5 per cent to India's GDP and 7.6 crore people get employment in the tourism sector. Tourism plays an important role in the economy of many countries of the world. There are endless possibilities for the tourism industry in India. Cultural tourism, religious tourism, village tourism, eco-tourism, medical tourism, heritage tourism etc. can be promoted. India's share in global tourism is 1.8 per cent, efforts should be made to bring it to 10 per cent by 2040. The rural economy should be linked to the tourism industry. The country will benefit by promoting village touri sm.There have been extensive changes in the higher education sector. Today,



the country has 70,683 higher education institutions, 1,334 universities, 51,959 colleges, 23 IITs and AIIMS, and 2,045 medical colleges. There is a need to focus more on education and skill development. The extensive changes under the New Education Policy 2020 are not yet reflected at the ground level from school to university. Education has to be directly linked to Indian knowledge, Indian languages, employment, internship, skill development, entrepreneurship and research. The economy of the states is directly linked to the economy of the country. There is a need for better coordination between the state and the central Government.For this, if necessary, the Constitution should be amended. There is a need to focus more on Uttar Pradesh, Maharashtra, Gujarat, North Eastern States. To make the country's economy 35 trillion dollars by 2047, it is necessary for the economy of the state of Uttar Pradesh to be at least 5 trillion dollars.More investment is required in artificial intelligence, green technology and quantum computing. Increasing research and investment in the green energy sector in the next five years will reduce the country's dependence on foreign countries for crude oil imports. In today's era, global uncertainty and geopolitical tension cannot be avoided.Bilateral and multilateral agreements will have to be made continuously for economic and strategic partnerships with the world's powerful countries and trading blocks. The pace at which the country's economic development is taking place is the highest in the world. There is a need to further accelerate the pace of development. If we are able to maintain the economic growth rate of 8-11 per cent in the coming 20 years, the country will have a developed economy of $35 trillion in 2047.


# Alarming Trend: 200,000 people give up Indian citizenship!

It has become increasingly common for the Indian population to travel abroad for better employment and education of opportunities, and the trend is not likely to slowdown in the near future. In fact, we are witnessing alarming levels of Indians giving up their Indian citizenship.In 2024, 2,06,378 Indians gave up their Indian citizenship, according to the Ministry of External Affairs. Although slightly lower than the numbers in 2023 (2.16 lakh) and 2022 (2.25 lakh), this still shows a large number of people leaving Indian citizenship behind. From 2019 to 2024, over 10 lakh Indians have officially renounced their citizenship.The main reason for this is that India does not allow dual citizenship. So, when Indians become citizens of another country like the U.S., Canada, Australia, the U.K., or Germany, they must legally give up their Indian passport. Many people are choosing to settle abroad for better jobs, education, and quality of life.To surrender Indian citizenship, people apply online. Their documents are checked, and if everything is fine, a renunciation certificate is issued within 60 days. Once citizenship is given up, they lose rights like voting or holding government jobs in India.However, many of them apply for OCI (Overseas Citizen of India) cards, which let them travel and stay in India without a visa. This growing trend highlights how global opportunities are pulling many Indians to settle abroad, even if it means giving up their official Indian identity.




# How Palantir's AI Powers U.S. Immigration and National Security Operations

Palantir Technologies is a software company. It plays a big role in U.S. government operations. The company helps with some of the country's most important and sensitive tasks. Its software is used in areas like military intelligence and immigration enforcement. It has been quietly shaping decisions that affect millions of people.Palantir is not just another tech startup. It was founded in 2003. The company had early support from In-Q-Tel, which is the CIA's investment arm. Palantir made a name for itself by helping U.S. intelligence agencies make sense of large, complex data. The company created software platforms like Gotham, Foundry, Apollo, and AIP (Artificial Intelligence Platform). These platforms combine data from different sources. They help users spot patterns and make decisions quickly.One government analyst explained that Palantir does more than just analyze data. It turns data into actionable information.Palantir is used by U.S. Immigration and Customs Enforcement (ICE). Specifically, ICE's Homeland Security Investigations (HSI) unit uses Palantir's Investigative Case Management (ICM) system. This software helps track potential threats, criminal activities, and immigration violations. It combines data from social media, criminal records, visa applications, and travel history.It tracks relationships between people, addresses, employers, and organizations.It alerts agents about suspicious behavior or inconsistencies.However, Palantir is not used by USCIS, the agency that handles visa and green card applications. It also doesn't play a role in visa interviews at U.S. consulates. The software is mainly used for investigations and enforcement, not for processing benefits.There is no confirmed contract linking Palantir to Customs and Border Protection (CBP) at ports of entry. However, experts believe its tools may support intelligence-gathering and border security efforts. One former DHS consultant described Palantir's technology as a "digital crystal ball." This means officials can run "what if" scenarios before making decisions.Palantir's Artificial Intelligence Platform (AIP) is its latest product. It combines big data with large language models, the same technology used in tools like ChatGPT. AIP allows users to Ask natural language questions like, "Which H-1B employers are under federal scrutiny?"Simulate the results of actions, such as deportations or security alerts.Use AI assistants to generate reports, identify risks, and suggest next steps.This creates an AI-powered command center that is used by military leaders, hospital managers, and government agents.Palantir has attracted attention from civil rights groups. Organizations like the ACLU have raised concerns about the software. They worry that Palantir's tools could lead to mass surveillance and targeted profiling, especially in immigration matters. Palantir insists that its software is ethical. The company says it follows strict privacy controls and human oversight. However, as Palantir expands into industries like healthcare and finance, many wonder where the line between security and surveillance lies.alantir's stock (PLTR) has grown significantly in 2025. The company has crossed a -$100 billion valuation. It is increasingly used by U.S. and allied governments worldwide. Some experts see Palantir as "the next Raytheon of software." This means it is seen as a digital defense contractor for the next generation of warfare and intelligence.Palantir's software affects many parts of society. It touches border security, military defense, public health, and finance. However, most people don't even know about it. If you are applying for a visa, working in AI, or concerned about privacy, Palantir matters. In a world where data is powerful, Palantir could be the most powerful software company you have never heard of.




# TCS Laying Off 12,000 Employees: What Does It Mean?





The largest IT export company in India, TCS, which is the short form for the legendary Tata consultancy services is set to do something beyond expectations in terms of layoffs. The company is reportedly laying of several thousands of people in order to comply with its global order and demand.Tata Consultancy Services (TCS), one of India's biggest IT companies, is planning to lay off around 12,000 employees. This decision is part of the company's cost-cutting strategy. By reducing its workforce, TCS is expected to save ?700 to ?800 crore every year.These savings are likely to boost the company's Profit After Tax (PAT) by about 2%. In the competitive IT industry, companies are under constant pressure to maintain profits and stay ahead. Cutting jobs is seen as a quick way to reduce expenses and improve financial performance.However, this move has a big impact on employees and their families. Losing a job can be a major setback, especially for those who have worked in the company for many years. While TCS gains financially, thousands of workers are left uncertain about their future.This situation shows a hard truth in the corporate world, where one person's loss becomes another's gain. TCS may show stronger numbers in the coming quarters, but the human cost behind those numbers cannot be ignored. The company has not yet shared details about which departments or regions will be most affected by the layoffs.

# US Visa Rules Changed: Here's What's Happening!




The United States immigration department has been constantly changing the rules and regulations regarding the issuance of new visa policies and they have brought in a new change now.Starting from September 2, 2025, most people applying for a U.S. non immigrant visa will need to go for an in-person interview. This includes almost everyone, even children under 14 and adults over 79, who earlier could often skip the interview.This is a major change. For the past few years, many people were allowed to get a visa without visiting the U.S. embassy. This was helpful during the COVID-19 pandemic. But now, the U.S. government has decided to bring back the interview rule for better security checks.However, some people can still get a visa without an interview. These include those applying for diplomatic visas (A-1, A-2, C-3), staff of international organizations (G-1 to G-4), and NATO employees. Very few exceptions will be made for age groups under 14 and over 79.If you are planning to apply for a U.S. visa after September 2, you should be ready for an interview. This change may also mean longer wait times for appointments and visa processing.It's a good idea to check the official U.S. embassy or consulate website in your country for the latest updates and booking details







# గుండె ఆగిపోయినంత పని అయింది: సూర్య షాకింగ్ కామెంట్స్!




ముంబైలోని వాంఖడే స్టేడియంలో గురువారం జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, ఇంగ్లాండ్ జట్టుపై 7 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ అనంతరం టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. మ్యాచ్ క్లైమాక్స్ దశలో తన గుండె వేగం నిమిషానికి 160 నుంచి 175కి పెరిగిపోయిందని సూర్యకుమార్ యాదవ్ ఒప్పుకున్నాడు. భారత్ నిర్దేశించిన 254 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ బ్యాటర్లు అద్భుతంగా పోరాడాడు. ముఖ్యంగా జాకబ్ బెథెల్ (105) సెంచరీతో భారత్‌ను భయపెట్టాడు. ఈ సందర్భంగా ఇంగ్లాండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్‌తో జరిగిన సంభాషణ గురించి సూర్య చెబుతూ.. "మీపై గెలవాలంటే మేము ఇంకా ఎన్ని పరుగులు చేయాలి? అని నేను హ్యారీ బ్రూక్‌తో అన్నాను. వారు లక్ష్య ఛేదనలో ఎక్కడా వెనక్కి తగ్గలేదు, ఎప్పుడూ రేసులోనే ఉన్నారు. కానీ మా బౌలర్లు మ్యాచ్‌ను మా వైపు తిప్పిన తీరు అద్భుతం" అని సూర్య కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో 42 బంతుల్లో 89 పరుగులు చేసిన సంజూ శాంసన్‌ను సూర్య ఆకాశానికెత్తేశాడు. "సంజూ శాంసన్ క్రీజులోకి వెళ్లినప్పుడే తనేం చేయాలో ఒక స్పష్టతతో ఉన్నాడు. వికెట్లు పడుతున్నా అతను ఏమాత్రం తగ్గకుండా బ్యాటింగ్ చేశాడు. గత ఏడాది కాలంగా అతను పడుతున్న కష్టానికి ఈరోజు తగిన ప్రతిఫలం దక్కింది. జట్టుకు కావాల్సిన ఇన్నింగ్స్ అతను ఆడాడు" అని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు. భారీ స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో బౌలర్లు చివరి ఓవర్లలో అద్భుతంగా రాణించారని సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. "బుమ్రా సామర్థ్యం ఏంటో మనందరికీ తెలుసు. క్లిష్ట సమయంలో అతను మరోసారి తన బాధ్యతను చాటుకున్నాడు. బుమ్రా, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ మ్యాచ్‌ను ఇంగ్లాండ్ చేతుల్లోంచి లాగేసుకున్నారు. అలాగే ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ కృషిని కూడా మరువలేం. ఆటగాళ్లు ఫీల్డింగ్‌లో అద్భుతంగా స్పందిస్తున్నారు" అని సూర్య వివరించాడు. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఫైనల్ పోరులో భారత్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. స్వదేశంలో ప్రపంచకప్ ఆడటం, టైటిల్ రేసులో ఉండటం కచ్చితంగా ఒత్తిడితో కూడుకున్న విషయమేనని, అయితే ఆటగాళ్లు మరియు సపోర్ట్ స్టాఫ్ అందరూ ఫైనల్ కోసం ఎంతో ఉత్సాహంగా ఉన్నారని సూర్యకుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశాడు.

# భారత్ ను ఫైనల్ చేర్చిన రియల్ హీరో అతనే, గేమ్ ఛేంజర్ - మలుపు తిరిగింది అక్కడే..!

టీమిండియా ఫైనల్ చేరింది. ఉత్కంఠ భరిత మ్యాచ్ లో సెమీ ఫైనల్స్ లో చే జారిన మ్యాచ్ చివరకు భారత్ ఖాతాలో పడింది. ఇంగ్లాండ్ బ్యాటర్ల వీర విహారంతో ఒక దశలో టీం ఇండియా బౌలర్లు చేతులెత్తేసారు. ఇక.. విజయం కష్టమే అనే అభిప్రాయం కనిపించింది. డెత్ ఓవర్లలో సీన్ మారింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు బౌండరీలే హద్దుగా చెలరేగుతున్నా.. ఆ సమయం లో గేమ్ ప్లాన్ మొత్తం సీన్ మార్చేసింది. అసలు ఈ సిసలైన టీ20 మ్యాచ్ లో భారత్ కు విజయం అందించి.. ఫైనల్స్ కు చేర్చిన ఘనత ఎవరిది. ముగ్గురు పేర్ల పైన చర్చ సాగుతున్నా.. ఆ గేమ్ ఛేంజర్ ఎవరు..టీ20 ప్రపంచ కప్ ఫైనల్స్ లో భారత్ అడుగు పెట్టింది. ఈ నెల 7వ తేదీన అహ్మదాబాద్ లో కివీస్ తో సూర్య సేన ఫైనల్స్ ఆడనుంది. సెమీ ఫైనల్స్ లో దాదాపు ఆశలు అడుగంటిన వేళ భారత్ తిరిగి పుంజుకుంది. సెమీఫైనల్ లాంటి ఒత్తిడి మ్యాచ్‌లో భారత ఓపెనర్లలో అభిషేక్ మరోసారి విఫలం అయ్యాడు. సంజూ మాత్రం తన మార్క్ బ్యాటింగ్ చేసాడు. ఇషాన్, సూర్య కుమార్, హార్దిక్, చివరలో శివం దుబే, తిలక్ బ్యాటింగ్ తో భారత్ భారీ స్కోరు చేసింది. 254 పరుగుల భారీ లక్ష్యా న్ని ఛేదించేందుకు ఇంగ్లాండ్ చివరి వరకు పోరాడింది. ఇంగ్లాండ్ తరపున జాకెబ్ బెథెల్ అద్భుతంగా ఆడి 48 బంతుల్లో 105 పరుగులు చేసి జట్టును పోటీలో నిలిపాడు. అతనికి తోడుగా విల్ జాక్స్5, జాస్ బట్లర్ 25 పరుగులు చేశారు. అయినప్పటికీ చివరికి ఇంగ్లాండ్ 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆటగాడు మాత్రం సంజూ శాంసన్ . అయితే, సంజూతో పాటుగా ఒత్తిడి భారీగా ఉన్న సమయంలో బూమ్రా.. అద్భుతమైన క్యాచులతో అక్షర్ పటేల్ విన్యాసాలు కోట్లాది మంది క్రికెట్ ఫ్యాన్స్ ను ఆశ్చర్యంలో ముంచేసాయి. ఈ ముగ్గురి పాత్ర సెమీస్ లో విజయం లో కీలకంగా మారాయి. ఇంగ్లాండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ వికెట్ భారత జట్టుకు మొదటి బ్రేక్ ఇచ్చింది. హార్దిక్ పాండ్యా వేసిన ఓవర్ తొలి బంతికే సాల్ట్ భారీ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. బంతి ఎత్తుగా గాల్లోకి వెళ్లగా, అక్షర్ పటేల్ దానిని సరిగ్గా అంచనా వేసి అద్భుత క్యాచ్ పట్టాడు. అక్షర్ పటేల్ అసలు అద్భుతం తర్వాత జరిగింది. జస్ప్రీత్ బుమ్రావేసిన స్లో బంతిని హ్యారీ బ్రూక్ తప్పుగా టైమ్ చేశాడు. బంతి చాలా ఎత్తుగా గాల్లోకి వెళ్లింది. ఆ సమయంలో 30 యార్డ్ సర్కిల్‌లో నిలిచిన అక్షర్ పటేల్ దానిని పట్టుకోవడానికి సుమారు 24 మీటర్లు పరుగెత్తాడు. చివరి క్షణంలో డైవ్ చేస్తూ అద్భుతంగా క్యాచ్ పట్టాడు. ఆ తరువాత ఇంగ్లాండ్ ను విజయం వైపు తీసుకెళ్తున్న విల్ జాక్స్ చివరి ఓవర్లలో అర్ష దీప్ బౌలింగ్ లో కొట్టిన షాట్ ను అక్షర్ పటేల్ ఎడమ వైపు దూరం పరుగెత్తి బంతిని అందుకు న్నాడు. వెంటనే శివం దూబేకు అందించాడు. దీంతో.. విల్ జాక్స్ అవుట్ అవ్వటంతో ఇండియన్ ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. ఇక, బూమ్రా చివరి ఓవర్లలో తన అనుభవం.. నైపుణ్యం ప్రదర్శించాడు. ఫుల్ ఫామ్ లో ఉన్న ఇంగ్లాండ్ బ్యాటర్ల నుంచి పరుగులు రాకుండా నియంత్రించాడు. స్వింగ్ లతో ఇబ్బంది పెట్టి సింగిల్స్ కు పరిమితం చేసాడు. ఇలా.. ఈ ముగ్గరితో పాటుగా మరొకరి గురించి సూర్య ప్రత్యేకంగా ప్రస్తావన చేసాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "మన ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్‌కు కూడా కొంత క్రెడిట్ ఇవ్వాలి. ఈ మ్యాచ్‌లో మా ఫీల్డింగ్ చాలా కీలక పాత్ర పోషించింది" అంటూ చెప్పుకొచ్చాడు. సెమీఫైనల్ లాంటి ఒత్తిడి మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు అద్భుతంగా ఫీల్డింగ్ చేయడం వల్లే జట్టు విజయం సాధించిందని ఆయన చెప్పుకొచ్చాడు. అయితే, ఏ ఒక్కరిని ఈ గెలుపు లో తక్కువ చేయలేని పరిస్థితి. సమిష్టిగా రాణించి ఒత్తిడి అధిగమించి.. టీం ఇండియా ఫైనల్స్ లో అడుగు పెట్టింది.

# 'మృత్యుంజయ్' మూవీ రివ్యూ

**నటీనటులు: శ్రీ విష్ణు - రెబ్బా మోనికా జాన్ - బేబీ ఊహ- సుదర్శన్- రచ్చ రవి - ఐశ్వర్య- అయ్యప్ప పి.శర్మ- బాలాదిత్య - సిజ్జు - కృష్ణ కౌశిక్ - నందగోపాల్ తదితరులు**
**సంగీతం: కాలభైరవ**
**ఛాయాగ్రహణం: విద్యాసాగర్ చింత**
**నిర్మాతలు: సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి**
**రచన- దర్శకత్వం: హుస్సేన్ షా కిరణ్**



గత వారం తన శైలి కామెడీ సినిమా విష్ణు విన్యాసంతో పలకరించాడు శ్రీ విష్ణు. కానీ అది ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ఇప్పుడతను థ్రిల్లర్ మూవీ 'మృత్యుంజయ్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సుకుమార్ శిష్యుడు హుస్సేన్ షా కిరణ్ రూపొందించిన ఈ చిత్రం చక్కటి ప్రోమోలతో ఆకట్టుకుంది. మరి సినిమాగా కూడా మృత్యుంజయ్ మెప్పించిందా? తెలుసుకుందాం పదండి.

**కథ:** మృత్యుంజయ్ అలియాస్ జై (శ్రీవిష్ణు) ఒక పత్రికలో సంస్మరణ ప్రకటనలు సేకరించే మార్కెటింగ్ ఉద్యోగి. చాకచక్యంగా ప్రకటనలు రాబట్టే క్రమంలో అతడికి ప్రతి చిన్న విషయాన్నీ నిశితంగా పరిశీలించే నైపుణ్యం అబ్బుతుంది. అలా ఒక చావు ఇంటికి ప్రకటన కోసం వెళ్లిన అతను చిన్నారిలో తనను తాను చూసుకుని.. చనిపోయిన ఆ పాప తండ్రి వెనుక మిస్టరీని ఛేదించాలని అనుకుంటాడు. ఈ క్రమంలో కొన్ని సంచలన విషయాలు తెలుసుకుంటాడు. అనేక మరణాలతో లింక్ ఉన్న ఈ కేసును ఛేదించడం కోసం అతను రంగంలోకి దిగుతాడు. కానీ పోలీసులు మాత్రం అతణ్ని పట్టించుకోరు. తన థియరీలను కొట్టిపడేస్తారు. కానీ మృత్యుంజయ్ డీలా పడకుండా ఈ మరణాల వెనుక ఉన్న హంతకుడిని వెతికి కనిపెట్టే ప్రయత్నం చేస్తాడు. ఇంతకీ ఆ కిల్లర్ ఎవరు.. అతను చేసిన హత్యల వెనుక మిస్టరీ ఏంటి.. చివరికి జై ఆ హంతకుడిని పట్టుకుని తన కథ ముగించాడా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** థ్రిల్లర్ సినిమాలు తీయడంలో మలయాళ దర్శకుల పనితనమే వేరు. ఓటీటీ విప్లవం మొదలయ్యాక మన ప్రేక్షకులు మలయాళ థ్రిల్లర్లకు బాగా అలవాటు పడి.. ఈ తరహా చిత్రాలు తెలుగులో రావే అంటూ నిట్టూర్చడం మామూలైపోయింది. కానీ ప్రతి ఇండస్ట్రీలోనూ దర్శకులు ఇక్కడ పాపులర్ అయిన జానర్లలోనే సినిమాలు తీస్తుంటారు. తాము ప్రభావితం అయిన మేరకే కథలు రాసి తెరకెక్కిస్తుంటారు. మన దగ్గర పకడ్బందీ థ్రిల్లర్లు అని చెప్పుకోదగ్గ సినిమాలు తక్కువే. ఐతే సుకుమార్ శిష్యుడైన హుస్సేన్ షా కిరణ్.. మన బలం కాదనుకున్న జానర్లో నియర్ పర్ఫెక్ట్ థ్రిల్లర్ తీసి మెప్పించాడు. వరుస హత్యలు చేసే ఒక కిల్లర్.. అతణ్ని పట్టుకునే హీరో.. ఈ ఫార్మాట్లో ఎన్నో సినిమాలు వచ్చినప్పటికీ.. ఇలాంటి స్టోరీనే డిఫరెంట్ ట్రీట్మెంట్.. ఆసక్తికర నరేషన్ తో ఆద్యంతం రసవత్తరంగా నడిపించి మార్కులు కొట్టేశాడు కిరణ్. అక్కడక్కడా కొన్ని లోపాలున్నప్పటికీ.. రెండు గంటల పాటు థ్రిల్లర్ ప్రియులను కుదురుగా కూర్చోబెట్టి ఉత్కంఠను పంచడంలో మృత్యుంజయ్ విజయవంతమైంది.

మృత్యుంజయ్ చాలా సింపుల్ కథతో తెరకెక్కిన సినిమా. తన ఐడెంటిటీ బయట పడకుండా పకడ్బందీగా హత్యలు చేసే ఒక తెలివైన కాంట్రాక్ట్ కిల్లర్.. చిన్న తీగ దొరికితే దాన్ని పట్టుకుని డొంకంతా లాగి ఆ కిల్లర్ ఆట కట్టించే హీరో.. వీరి మధ్య నడిచే క్యాట్ అండ్ మౌస్ గేమే ఈ సినిమా. హీరో - విలన్ మధ్య మైండ్ గేమ్స్ ప్రేక్షకుల్లో ఆద్యంతం ఒక క్యూరియాసిటీ రేకెత్తిస్తూ కథనాన్ని రక్తి కట్టిస్తాయి. కథ తాలూకు సెటప్ చాలా సింపుల్ గా ఉండడమే కాదు.. ఎక్కువ క్యారెక్టర్లు కూడా లేకపోవడం మృత్యుంజయ్ ప్రత్యేకత. ప్రేక్షకుల బుర్రలు బద్దలు కొట్టుకునేలా మరీ ఎక్కువ చిక్కుముడులు కూడా లేకపోయినా.. వాట్ నెక్స్ట్ అనే ప్రశ్న మాత్రం ప్రేక్షకులను వెంటాడుతూ ఉంటుంది. మొదట్లో ఓ బిల్డప్ ఇచ్చి తర్వాత తేల్చేసే సినిమాలా కాకుండా.. కథనం గ్రాఫ్ క్రమంగా పెరుగుతూ పోతుంది. ముఖ్యంగా మిడిల్ పోర్షన్స్ నుంచి మృత్యుంజయ్ స్థాయి మారుతుంది. ముగింపులో సినిమా వేరే లెవెల్ కు వెళ్తుంది.

మృత్యుంజయ్ మొదలైన తీరు చూస్తే అంత మంచి ఇంప్రెషన్ ఏమి కలగదు. సంస్మరణ ప్రకటనలు సేకరించే మార్కెటింగ్ ఉద్యోగిగా హీరో పాత్ర పరిచయం ఆసక్తికరంగానే అనిపించినా.. తర్వాతి సన్నివేశాలు సాధారణంగా సాగుతాయి. మర్డర్ మిస్టరీ థ్రిల్లర్లలో హత్య.. దాని చుట్టూ పరిణామాలు.. మలుపులను ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తారు. కానీ ఇందులో మాత్రం ఎమోషనల్ టచ్ తో ఆ సీన్లు సాగుతాయి. దీంతో థ్రిల్ కోసం చూస్తే ఈ సెంటిమెంట్ ఏంటి అనిపిస్తుంది. కానీ తనది కాని ఒక టాస్కును హీరో నెత్తికి ఎత్తుకోవడానికి బలమైన కారణం ఉండాలనే దర్శకుడు ఈ సన్నివేశాలు పెట్టాడని తర్వాత అర్థం అవుతుంది. మొదట్లో పెద్దగా ప్రాధాన్యం లేనట్లుగా అనిపించే చాలా విషయాలను రెండో అర్థంలో కథలో కీలకమైన మలుపులకు లింక్ పెట్టిన విధానం ఆకట్టుకుంటుంది. థ్రిల్లర్ సినిమాల్లో విలన్ని చివరిదాకా దాచి పెట్టడం ఒక స్టైల్. అలా కాకుండా విలన్ని మధ్యలో ఓపెన్ చేసేసి.. అతన్ని పట్టుకోవడం మీద కథను నడిపించడం ఇంకో స్టైల్. కిరణ్ రెండో మార్గంలోనే నడిచాడు. ఇంటర్వెల్ దగ్గర విలన్ ఫేస్ బయటపెట్టి హీరోకు అతడికి మధ్య మంచి ఫేసాఫ్ కు గ్రౌండ్ ప్రిపేర్ చేశాడు.

ద్వితీయార్థంలో హీరో-విలన్ మధ్య ఎత్తులు పై ఎత్తులతో కథనం రసవత్తరంగా సాగుతుంది. హీరోను ఎలివేట్ చేయడం కోసం చూడకుండా.. విలన్ పాత్రనే హైలైట్ చేస్తూ గేమ్ అతనే ఆడుతున్నట్లు చూపించడం ద్వారా దర్శకుడు తన ప్రత్యేకతను చాటాడు. దీని వల్లే కథనం రక్తి కట్టింది. చివర్లో హీరోకు ఇవ్వాల్సిన ఎలివేషన్ ఇచ్చేశాడు. పతాక సన్నివేశాలు సినిమాను వేరే స్థాయిలో నిలబెడతాయి. హీరో-విలన్ మధ్య మైండ్ గేమ్.. డైలాగ్ ప్లే.. చివరగా హీరో ఇచ్చే కౌంటర్ అదిరిపోయాయి. ఐతే ఈ మొత్తం వ్యవహారంలో పోలీసుల పాత్రను తేల్చేయడం.. వారి ఇన్వెస్టిగేషన్ తీరును సిల్లీగా చూపించడం మాత్రం అంతగా ఆకట్టుకోదు. సంబంధిత సన్నివేశాలు సినిమాకు మైనస్ అయ్యాయి. హీరోయిన్ పాత్రను రొటీన్ గా చూపించకపోవడం బాగున్నా.. ఆ పాత్ర వల్ల పెద్దగా ప్రయోజనం లేకపోయింది. ఈ ప్రతికూలతల్ని పక్కన పెడితే.. మృత్యుంజయ్ రెండు గంటల తక్కువ నిడివిలో ఎక్కువ శాతం ఎంగేజింగ్ గా.. ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరిస్తుంది. థ్రిల్లర్ ప్రియులకు ఇది మంచి కాలక్షేపం.

**నటీనటులు:** ఈ మధ్య కామెడీకి కేరాఫ్ అడ్రస్ గా మారిన శ్రీ విష్ణు.. 'మృత్యుంజయ్'తో మళ్లీ పాత స్టయిల్లోకి మారాడు. సీరియస్ క్యారెక్టర్లోకి పరకాయ ప్రవేశం చేశాడు. ఐతే గతంలో సీరియస్ క్యారెక్టర్లు చేసినా.. ఇలాంటి థ్రిల్లర్ మూవీలో నటించడం మాత్రం ఇదే తొలిసారి. క్యారెక్టర్ చాలా కన్విన్సింగ్ అనిపించేలా శ్రీ విష్ణు నటన సాగింది. పాత్రకు అవసరమైన కాన్ఫిడెన్స్ చూపిస్తూనే.. ఎమోషనల్ సీన్లలో హృద్యమైన నటనతో శ్రీ విష్ణు ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంతో అతడికి కొందరు కొత్త అభిమానులు తయారు కావచ్చు. రెబ్బా మోనికాది రెగ్యులర్ హీరోయిన్ క్యారెక్టర్ కాదు. హీరోతో లవ్ ట్రాక్.. రొమాన్స్ లాంటివేమీ లేకుండా.. కథకు అవసరమైన పాత్రలో ఆమె నటించింది. కమిషన్ పాత్రలో తన పెర్ఫామెన్స్ ఓకే. విలన్ పాత్ర పోషించిన కొత్త నటుడు సినిమాలో పెద్ద సర్ప్రైజ్. బాగా అనుభవం ఉన్న వాడిలా నటించాడు. సటిల్ యాక్టింగ్ తో ఆకట్టుకున్నాడు. విలన్ అసామాన్యుడు అనిపించేలా అతను పెర్ఫామ్ చేశాడు. సుదర్శన్.. రచ్చ రవి.. అయ్యప్ప శర్మ.. ఐశ్వర్య సహాయ పాత్రల్లో ఆకట్టుకున్నారు.

**సాంకేతిక వర్గం:** 'మృత్యుంజయ్'కు సాంకేతిక హంగులు బాగానే కుదిరాయి. పాటలు లేని ఈ సినిమాలకు కాలభైరవ నేపథ్య సంగీతంతో బలం చేకూర్చే ప్రయత్నం చేశాడు. థ్రిల్లర్ సినిమాల శైలికి నప్పేలా రేసీ బీజీఎం అందించాడు. కొన్ని చోట్ల స్కోర్ కాస్త లౌడ్ అనిపించినా.. ఓవరాల్ గా కాలభైరవ మంచి పనితనమే చూపించాడు. విద్యాసాగర్ చింత ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. అతను ఎంచుకున్న కలర్ థీమ్స్.. సినిమా నడతకు సరిపోయాయి. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ ల తన నైపుణ్యాన్ని చూపించారు. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. ఈ కథకు సపోర్ట్ చేసిన నిర్మాతలు అభినందనీయులు. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ హుస్సేన్ షా కిరణ్.. తనది సుకుమార్ స్కూల్ అని బలంగా చాటి చెప్పాడు. థ్రిల్లర్ సినిమాల్లో రొటీన్ అనిపించే కథే అయినా.. స్క్రీన్ ప్లేతో అతను మ్యాజిక్ చేశాడు. ఇంటలిజెంట్ ప్లేతో ప్రేక్షకులను అరెస్ట్ చేయగలిగాడు. హీరో.. విలన్ పాత్రలను అతను రాసుకున్న విధానం.. సినిమాను ముగించిన తీరు రచయితగా-దర్శకుడిగా తన పనితనాన్ని చాటుతాయి.

# 'కన్నప్ప' బ్యూటీ సైలెంట్ గా షాక్ ఇచ్చిందే!



'కన్నప్ప' చిత్రంతో ప్రీతీ ముకుందన్ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన బ్యూటీ. అప్పటికే టాలీవుడ్ లో 'ఓం బీం భుష్ 'అనే చిత్రంతో ఎంట్రీ ఇచ్చినా? ఆ సినిమా రీచ్ అవ్వకపోడంతో ప్రీతీ పేరు ఎక్కడా బయటకు రాలేదు. అలాగని 'కన్నప్ప' హిట్ చిత్రం కాదు. మంచు ఫ్యామిలీ సినిమా కావడం సహా పాన్ ఇండియాలో పెద్ద ఎత్తున ప్రచారం దక్కడంతో? ప్రీతీ ముకుందన్ పేరు టాలీవుడ్ లో సంచలనంగా మారింది. నెమలి పాత్రలో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అందం, అభినయంతో మంత్ర ముగ్దుల్నిచేసింది. ఆ తర్వాత మళ్లీ మరో తెలుగు సినిమాలో ఛాన్స్ అందుకోలేదు. కానీ ఈ బ్యూటీ చాప కింద నీరులా బాలీవుడ్ లో కూడా విస్తరిస్తుంది. ఏకంగా ఓ సినిమా షూటింగ్ ని సైతం క్లైమాక్స్ కు తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేసింది. ఇంతకీ ఏంటా సినిమా అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. కార్తీక్ ఆర్యన్ కథానాయకుడిగా మృగ్ దీప్ సింగ్ లాంబా 'నాగ్జిల్లా' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్లగా చాలా మంది భామల్ని పరిశీలించారు. కానీ ఎవర్ని ఎంపిక చేసారు ? అన్నది మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. దీంతో హీరోయిన్ స్థానం ఇంకా ఖాళీగానే ఉందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆ స్థానంలో ప్రీతీముకుందన్ ఎంపిక చేసి సైలెంట్ గా షూటింగ్ కూడా పూర్తి చేస్తున్నారని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించి కీలకమైన సన్నివేశాలు పూర్తి చేసారు. మరో ఏడు రోజుల పాటు షూటింగ్ కు హాజరైతే ఆమె పార్టు పూర్తవుతుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థలు అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. ప్రీఈతీ కూడా ఎక్కడా రివీల్ చేయలేదు. సైలెంట్ గా షూట్ పూర్తిచేసి షాక్ ఇచ్చింది. హీరోయిన్ పాత్రకు ప్రీతీ పర్ఫెక్ట్ గా సూటవుతుందనే ఆమెను ఎంపిక చేసినట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. ఇందులో కార్తీక్ ఆర్యన్ నాగ్ అనే సర్పం పాత్ర పోషిస్తున్నాడు. ప్రీతీ ముందుకుందన్ పాత్ర ఎలా ఉంటుంది? అన్నది మాత్రం రివీల్ చేయలేదు. ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్- మహావీర్ జైన్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రీతీ ముకుందన్ విషయానికి వస్తే తెలుగుతో పాటు తమిళ, మలయాళ చిత్రాల్లో కూడా అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంది. కానీ అక్కడా అమ్మడు ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇంత వరకూ బిజీ నటిగా మారలేకపోయింది. ప్రస్తుతం తమిళ్ లో 'ఇదయాం మురళీ', తెలుగులో 'ఏమో ఏమో ఇది' చిత్రాల్లో నటిస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM